


# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 16 | జులై | 2023 | పేజీలు : 6


## ఔదార్యం చాటుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కృపాకర్



**సూర్యాపేట, జూలై15(మనం న్యూస్):** ప్రజలకు తన వంతు సేవలు అందిస్తూ వార్డు ప్రజలకు అండగా నిలిచే బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టన క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి పావనికృపాకర్‌లు మరోకసారి జౌదార్యం చాటుకున్నారు. 45వ వార్డు నందు నివాసం ఉంటున్న నారసయణదాసు కవిత బైక్ మీద నుండి కిందపడి చేయి విరగడంతో అమ్మ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గండూరి పావని కృపాకర్‌లు అమ్మ హాస్పటల్‌కు వెళ్లి కవితను పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 30000/- ఆర్థిక సాయం చేశారు.

# ప్రతి గుంటలో సాగు చేయబడిన పంటను కచ్చితంగా నమోదు చేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, జూలై 15 (మనం న్యూస్):** ప్రతి గుంటలో సాగుచేయబడిన పంటను ఖచ్చితంగా నమోదు చేయాలని, రైతు బీమాలో ప్రతి రైతు నమోదు అయ్యేలా క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు కలెక్టట్ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో ఆమె సమవేశమై పంటల నమోదు, రైతుబీమా, ఎరువుల పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో ఒక లక్షా 40 వేల 482 ఎకరాలలో పంటల నమోదు జరిగిందని, 59 వేల 374 ఎకరాలలో వరినాట్లు పూర్తి అయ్యాయని, 72 వేల 625 ఎకరాలలో పత్తి, 677 ఎకరాలలో కందులు, 16 వేల 53 ఎకరాలలో పండ్లు, కూరగాయలు వేయడం జరిగిందని, ఇంకా ఒక లక్షా 62 వేల ఎకరాలలో వరి నాట్లు వేయవలసి వుందని తెలిపారు. ఇప్పటి వరకు 56 వేల 296 ఎకరాలలో పంట నమోదును ఆన్ లైన్ చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రతి గుంటలో సాగు చేయబడిన పంట వివరాలు నమోదు చేయాలని, సబ్ సర్వే నెంబరు ప్రకారం నమోదు చేయాలని, పంట వేశాక 4 వారాల లోపు నమోదు పూర్తి చేయాలని తెలిపారు. పట్టాదారు పుస్తకం పొందని రైతులను గుర్తించి సర్వే నెంబరు, రైతు వారిగా, ఆధార్ వారిగా ఆన్ లైన్ నమోదు చేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వచ్చే ఆగష్టు 15 లోగా పంటల నమోదు పూర్తి చేయాలని, ఎడిఎ లు, ఏఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. వచ్చే ఆగష్టు 5 లోగా అర్హులైన ప్రతి రైతును రైతు బీమా పథకంలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2,66,881 మంది రైతులు ఉన్నారని, వీరిలో గత సంవత్సరం ఒక లక్షా 15 వేల 905 మంది రైతులు రెన్యువల్ అయ్యారని, పాస్ బుక్ పొంది రెన్యువల్ చేయుంచుకోని రైతులు 57 వేల 826 మంది ఉన్నారని, వీరందరికి రైతుబీమా వర్తించేలా వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రతి రైతును నమోదు చేయాలని, రైతు వేదికలలో రైతు బీమా చేయించుకోని రైతుల వివరాలను ప్రదర్శించాలని, వ్యవసాయ విస్తరణాధికారులు రోజువారి టార్గెట్ నిర్ణయించుకొని పనిచేయాలని, సన్న చిన్న కారు రైతులు, ఎస్సి, ఎస్టి, మహిళా రైతులకు ప్రాధాన్యతనిచ్చి నమోదు చేయాలని, తేది 14 ఆగస్టు1964 నుండి 14 ఆగస్టు 2005 లోపు జన్మించిన వారు మాత్రమే అర్హులని, ఆధార్ ప్రకారం పుట్టిన తేదీ ప్రామాణికమని తెలిపారు. ఈ పంట సీజన్ లో ఎరువులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈనెలాఖరు వరకు సంబంధించి 7010 మెట్రిక్ టన్నుల యూరియాకు 9584 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, డిఎపి సంబంధించి 3575 మెట్రిక్ టన్నులకు గాను 1972 మెట్రిక్ టన్నులు ఉందని, పొటాష్ సంబంధించి 1062 మెట్రిక్ టన్నులకు గాను 344 మెట్రిక్ టన్నులు ఉందని, కాంప్లెక్స్ సంబంధించి 4925 మెట్రిక్ టన్నులకు గాను 6016 మెట్రిక్ టన్నులు ఉందని, స్టాక్ అవసరాన్ని బట్టి వెంటనే తెప్పించడం జరుగుతుందని తెలిపారు. ఇ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు అమ్మాలని, ఎరువుల స్టాక్ వివరాలు ఎఇఓలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎరువుల అమ్మకం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్లు నీలిమ, వెంకటేశ్వర్లు, నీలిమ, ఏఓలు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## 1 నుండి 19 వయసు గల ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, జూలై 15 (మనం న్యూస్):** ఈనెల 20 న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి 19 సంవత్సరముల లోపు వయసు గల ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి వైద్య అధికారులను ఆదేశించారు. శని వారం నాడు కలెక్టరేట్ మీటింగ్ హాలులో వైద్య ఆరోగ్య అధికారులతో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున చేపట్టవలసిన చర్యలపై, మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20 న అంగన్వాడీలు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కాలేజీలు, వృత్తి విద్యా కాలేజీలలో ఒకటి నుండి 19 సంవత్సరముల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు వేయాలని, ఆరోజు ఎవరైనా మాత్రలు వేసుకోని వారు ఉంటే తిరిగి ఈనెల 27 న వేయాలని తెలిపారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం గురించి మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు ఒక డోస్ కూడా వేసుకొని డ్రాప్ అవుట్ పిల్లలు, అసలు ఏ డోస్ కూడా వేసుకొని మిస్సింగ్ పిల్లలను ఈనెల 20వ తేదీ లోపు ఆశా, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది సహకారంతో సర్వే చేసి గుర్తించి వాక్సిన్ అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రావు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నా నాయక్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీకి మళ్లీ అధికారమిస్తే మోటార్లకు మీటర్లు..!

### కాంగ్రెస్ ను గెలిపిస్తే ఫ్రీ కరెంటు లో కోతలు

### రైతు ను రాజు చేయటమే రాష్ట్ర సర్కార్ లక్ష్యం..!

### రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్



**మిర్యాలగూడ జులై 15 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం సహా పంటల సాగుకు పెట్టుబడి సాయం అదే విధంగా 24 గంటల ఫ్రీ కరెంట్ ను ఇస్తూ అన్నదాతలను ప్రోత్సహిస్తూ రైతును రాజు గా చేయడమే లక్ష్యంగా పాలన సాగుతుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ అవంతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య(సంపత్), వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఇతర పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ మహోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా విద్యుత్ ను అందిస్తూ పరిశ్రమలు, వ్యవసాయ రంగ అభివృద్ధికి పాటుపడు తున్న బీఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణకు ఉనికిని కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ తన మనుగుడ కోసం ఫ్రీ కరెంట్ కొద్ది గంటలే సరఫరా చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారని..24 గంటలు కరెంటు ఇచ్చే బీఆర్ ఎస్ ప్రభుత్వం కావా ల్న మూడు గంటలే కరెంటు ఇస్తామం టున్న కాంగ్రెస్ కావాల్న అని లింగయ్య ప్రశ్నించారు. బీజేపీకి మళ్లీ అధికారం ఇస్తే మోటార్లకు మీటర్లు కాంగ్రెస్ ను గెలిపిస్తే ఫ్రీ కరెంట్ లో కోతలు తప్ప రైతాంగానికి మేలు చేసేది ఏమి లేదన్నారు. రైతు భీమా, రైతు బంధు సహా ఇతర పథకాలతో దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పని చేసి రైతులకు భరోసాగా ఉండాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా వందల కోట్లతో అన్ని పల్లెల్లో సీసీ రోడ్లు, ప్రధాన రహదారులకు బీటీ నిర్మాణం సహా అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ తో పాటు మూడో పర్యాయం గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఆగ్రో స్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏడిఏ పోరెడ్డి నాగమణి, ఏఎంసీ సెక్రటరీ శ్రీధర్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలిః జడ్పీ చైర్ పర్సన్




**సూర్యాపేట/మోతె జూలై 15 మనం న్యూస్ః** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు అన్నారు. శనివారం మోతె మండల పరిషత్‌లో నిర్వహించిన సర్వసభ్యసమావేశానికి హాజరై మాట్లాడుతూ....... ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టిని సారించి అభివృద్ధి నిధులను కేటాయిస్తున్నారని, దీనికి తగ్గట్టుగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బందిపై ఉంటుందని పేర్కోన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కోన్నారని ఈ పరిస్థితులను స్వయంగా చూసిన సిఎం కేసిఆర్ అన్నదాతల అభివృద్ధికి పెద్దపీఠ వేశారని, ఇందులో భాగంగానే రైతు బీమా, పంట పెట్టుబడి, 24 గంటల విద్యుత్‌తో రైతాంగం సాగు విస్తీర్ణం పెంచుకుని తెలంగాణ రాష్ట్రంలో కర్షకులు ఆర్థికంగా బలోపేతం అయ్యారని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన మంచినీరు అందిస్తున్నారని అన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు సభ దృష్టికి తీసుకోచ్చారు. ఆయా సమస్యలపట్ల సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి ముప్పాని ఆశ, జడ్పీటిసి పుల్లారావు, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, జూలై 15 (మనం న్యూస్) :** ముస్లిం,మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక 33 వ వార్డులో మున్సిపాలిటీ నిధులు 5 లక్షల రూపాయలతో ఆధునికరించిన పీర్ల చావిడిని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకొని వారి సంక్షేమాన్ని విస్మరించారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పీర్ల పండుగకు ప్రత్యేకత ఉందని పది రోజుల పాటు జరిగే పీర్ల పండుగ ఉత్సవాలు ముఖ్యంగా హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ముస్లిం,మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే ను గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఖదీర్ పాషా,ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నయీమ్,మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రహీం,కౌన్సిలర్లు షఫీ,కోట మధు,కందుల చంద్రశేఖర్,షేక్ షఫీ,కల్లూరి పద్మజ,వంటి పులి రమా శ్రీనివాస్,కట్టే బోయిన శ్రీనివాస్, లలిత,రమేష్,ఖాజా మొయినుద్దీన్,ఖాజా,డాక్టర్ బ్రహ్మం,ప్రసాద్ రెడ్డి,నిజాముద్దీన్,ఉపేందర్ గౌడ్,బత్తుల ఉపేందర్,ముస్తఫా,పాండు,షేక్ ఉద్దండు,ఫయాజ్,ముస్తఫా, అల్తాఫ్,అబ్బు,యూసఫ్,షేక్ జానీ,నిస్సార్,అజ్జు,సలీం,ముస్లిం మైనార్టీ నాయకులు,మత పెద్దలు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు మద్దతుగా జాతీయ మాలమహానాడు



**మునుగోడు జులై 15 ( మనం న్యూస్) :** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మెకు 10 వ రోజకు చేరింది. జాతీయ మాలమహానాడు మండల కమిటీ అధ్వర్యంలో వారికి మద్దతు తెలపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెల్లం బాల శివ రాజు, రామలింగయ్య, రెడ్డిమల్ల వెంకటేష్, కూకుట్ల మల్లేశ్, కూకుట్ల శంకర్, కూకుట్ల శంకర్,,రాసమళ్ళ బాబు,ఈద ప్రవీణ్ కుమార్, ఈద పవన్,అద్దంకి అంజయ్య,దశరథ, డోల్ దెబ్బ మలిగ యాదయ్య, సి ఐ టియు నాయకులు వరికుప్పల ముత్యాలు,గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు రెడ్డిమల్ల యాదగిరి,పందుల నర్సింహా,ఎర్ర అరుణ,పెద్దమ్మ, పెరుమాల్ల రాజీవ్,దోటి ప్రవీణ్, సత్యనారాయణ, లక్ష్మయ్య, జేలేందర్, శేఖర్ గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**మునుగోడు, జూలై 15 (మనం న్యూస్) :** మండల పరిధిలోని సోలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నకరెకంటి మల్లయ్య గౌడ్ శనివారం అకస్మాత్తుగా మృతిచెందాడు. తెలుసుకున్న మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరిగి నరసింహ మల్లయ్య మృతు దేహానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి అండగా ఉంటామని ధీమానిచ్చారు.ఈ కార్యక్రమంలో మేక ప్రదీప్రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, దినేష్, నక్క వెంకన్న, బొమ్మగోని అనిల్, గోసుకొండ స్వామి, ముచ్చపోతుల నరసింహ, పగిళ్ల శ్రీను,బోయపల్లి శ్రీను,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకస్మిక మృతి

**మునుగొడు జులై 15 (మనం న్యూస్ )**

మునుగోడు మండలం సోలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నకరెకంటి మల్లయ్య గౌడ్ శనివారం అస్మాత్తుగా మరణించాడు. తెలిసిన వేను వెంటనే తన కుటుంబంన్ని పరంమర్శించిన మునుగోడు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్, మేక ప్రదీప్రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, దినేష్, నక్క వెంకన్న, బొమ్మగోని,అనిల్, గోసుకొండ స్వామి, ముచ్చపోతుల నరసింహ, పగిళ్ల శ్రీను,బోయపల్లి శ్రీను,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాడకు,ప్రతి పల్లెకు,ప్రతి గడపకు అంజి యాదవ్



**అనంతగిరి, జూలై 15(మనం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని రెండవ రోజు మన ఊరుకు మన గడపకు అంజి యాదవ్ కార్యక్రమం లకారం శాంతినగర్,మొగలాయి కోట,కిష్టాపురం గ్రామాలలో నిర్వహిస్తున్న సమయంలో ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.అనంతరం మొగలాయి కోట గ్రామంలో మైసమ్మ,బొజ్జ రాంబాబులకు ఆర్థిక సాయం అందించిన అంజి యాదవ్.ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలకు పూర్తయిన ఇంకా వాడలు మురికి వాడల గానే మిగిలిపోయాయి గ్రామాలకు సరైన రోడ్ల వసతులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎంతోమంది ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరా కోరగా అవకాశాలు కల్పించి ఉద్యమ సమయంలో లేని వారికి ఎక్కువ అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.గ్రామాలలో యువత చెడు అలవాట్లకు బానిస అయ్యి చదువుల గుడికి దూరమవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో యువత కొత్తతరాన్ని యువతనికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్, కతిమాల వెంకన్న,వెంకటరత్నం, ముత్యాలరావు, రాములు,నరసయ్య, సుగుణమ్మ,ముత్యాల రాణి,సతీష్,నాగరాజు,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు, జూలై 15 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో దొమ్మాటి పార్వతమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ శనివారం మృతురాల దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా 10,000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎమ్డి రఫిక్ కట్కూరు శంకర్ బండారి మల్లేష్ మల్లయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభ్యం

### –ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్

**అడవిదేవులపల్లి, జూలై 15(మనం న్యూస్) :** నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని మొలకచర్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి.వెంకట్రామ్ అన్నారు. శనివారం మండల పరిది లో ప్రాథమిక ఉన్నత పాఠశాల మొలకచర్ల యందు ౖఖీఅ సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభాపాటవాలు పరిశీలనతో పాటు ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్న వివిధ సౌకర్యాలను తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మధ్యమంలో నాణ్యమైన విద్యను ఉన్నత విద్యాభ్యసించిన ఉపాధ్యాయులు బోధించడమే కాకుండా ప్రతి సంవత్సరము గురుకులాల ప్రవేశ పరీక్షకు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులు ఎంపిక అయ్యేటట్లు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వం చే ప్రతి ఒక్క విద్యార్థికి రెండు జతల ఏకరూప దుస్తులతోపాటు, వాటి పుస్తకాలు నోట్ బుక్స్ లు మరియు రుచికరమైన నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజు మధ్యాహ్నం అందజేయడం జరుగుతుందని తెలిపారు.వారానికి మూడు గుడ్లు విద్యార్థులకు అందజేయడం తో పాటు విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థిని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన నోటు పుస్తకాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి రమాదేవి విజయలక్ష్మి ప్రదీప్ కృష్ణయ్య వీరేష్ మరియు యేసు తదితరులు పాల్గొన్నారు.




## ఆంధ్రా నుండి ఇసుక అక్రమ తరలింపు




**చింతలపాలెం మండలం,జులై 15 (మనం న్యూస్):** శనివారం తెల్లవారు జామున సుమారు 04.00 గంటల సమయమన గుడిమల్కాపురం గ్రామ సివారున, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేయుచున్న అ్క 39ఖ ఒ 7759 నంబరుగల త్రిప్పర్ లారీని టజ్ఖ్ఫీ చేసి, కేసు నమోదు చేసి అట్టి లారి డ్రైవర్ అయిన నెమలి గోపి ని హుజూర్ నగర్ కోర్ట్ కు రిమాండు కు తరలించి నట్లు గా ఖిఐ చింతలపాలెం గారు తెలియజేసినారు.

# వర్గ సామాజిక పోరాటాల ద్వారా బహుజన రాజ్యాధికారం సాధించాలి

## ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ ఉమ్మడి సమావేశం లో యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**నాగార్జునసాగర్ జూలై 14 (మనం న్యూస్):** దేశంలో, రాష్ట్రంలో వర్గ సామాజిక పోరాటాల నిర్మాణం ద్వారా మారక్స్ అంబేద్కర్ పూలే సైద్ధాంతిక ఆలోచన ద్వారా బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా యంసిపిఐయు ప్రజా సంఘాలు పోరాటాలు నిర్వహించాలని ఆ పోరాటం లో దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థను విధ్వంసం చేసి ప్రజలు అంతా ఎలాంటి కష్టాలు ఇబ్బందులు లేని వ్యవస్థ బహుజన రాజ్యాధికారం సాధించాలి అని యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. జూలై 15 16 తేదీలలో పోతుగంటి కాశి యం సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులునాగార్జునసాగర్ విజయ్ విహార్ లో ఏర్పాటు చేయనుంది ప్రజా సంఘాలు అయిన అఖిలభారత రైతు సమాఖ్య అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య , అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం , అఖిలభారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సమాఖ్య ఐక్య ప్రజా నాట్య మండలి మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ల ఉమ్మడి సమావేశం కామ్రేడ్ వసుకుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సమావేశం ను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం రూపొందించాలని, రైతు సంక్షేమం గా ఉండాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిన విధానం ను ఉపసంహరణ చేసి సమగ్ర కార్మిక విధానం రూపకల్పన కై సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు రూపకల్పన చేయాలని, సమగ్ర యువజన విధానం, ఉద్యోగ క్యాలెండర్ రూపకల్పన కై ఉద్యోగం ఉపాధి కై యువజన పోరాటాలు పెంచాలని, చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు సాధనకై, మహిళా రక్షణ చట్టం సమగ్ర అమలు కై సమరశీల మహిళా పోరాటాలు నిర్మాణం చేయాలని, గిరిజన హక్కుల కోసం, పోడు రైతుల సమస్యల్లో న్యాయం కోసం గిరిజన సంఘం పోరాడాలని,కళా సాంస్కృతిక రంగాల్లో అశ్లీల, బూతు, వ్యాపార ధోరణులను అరికట్టేందుకు ప్రజా కళలను పరిరక్షణకు ప్రజా సాంస్కృతిక పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాలు విజయవంతం కావాలంటే గ్రామ క్షేత్రం లోకి ప్రజాసంఘాలు తరలాలనిప్రజలు కేంద్రంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్స్ పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, మంద రవి, కుంభం సుకన్య, వి, తుకారాం నాయక్ పరికిరాల భూమయ్య,వసుకుల సైదక్క,, మైదానం శెట్టి రమేష్,తుడుం అనిల్ కుమార్, నర్రా ప్రతాప్, వసుకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు(ఎం), జూలై 15 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండలానికి చెందిన బూడిద జయమ్మ శుక్రవారం రాత్రి చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ వారికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలన్న ద్వారా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బురు వెంకటేశం, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగ్గిరి యాదగిరి, మాజీ సర్పంచ్ కుసుమని హరిచంద్ర, ఉప సర్పంచ్ అంజమ్మ, వెంకటేష్, పాల సంఘం చైర్మన్ పోకల బిక్షపతి, ఓబిసెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుగురు హరిబాబు, బత్తిని సోమన్న, బూడిది పుల్లయ్య, బూడిది మల్లయ్య, బూడిద పరశురాములు, అనేందర్, పోకల వెంకటేశం, బత్తిని నరేష్, జీడి ఎలేందర్, ఆలంశెట్టి లక్ష్మీనారాయణ, పంజాల యాదగిరి, ఇందూరి యాదగిరి, కొత్తపెల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఆత్మకూరు(ఎం), జూలై 15 (మనం న్యూస్):** రెడీమేడ్ బంగారు నగలు మార్కెట్లోకి రావడంతో స్వర్ణకారుల వృత్తి ప్రశ్నార్థకంగా మారిందని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలా చారి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల స్వర్ణకార సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దళిత బంధు మాదిరిగా స్వర్ణకారులకు 10 లక్షల ఆర్థిక సాయం అందించి, 50 ఏళ్లు దాటిన ప్రతి స్వర్ణకారుడికి 3వేల పింఛన్ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. విశ్వకర్మలకు వృత్తిని ప్రోత్సహించేందుకు అధునాతన యంత్రాలను సబ్సిడీపై అందించాలని అన్నారు. స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు సిద్ది విజయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు కే సంతోష్ కుమార్, శ్రీకాంత చారి, సత్యనారాయణ చారి, నరసింహచారి, బిక్షమాచారి మండల నాయకులు నంగునూరి రమేష్, సత్యనారాయణచారి, కొల్లోజు సంతోష్, రాజు, బ్రహ్మం శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు మంజూరిపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**వలిగొండ, జూలై 15 (మనం న్యూస్) :** వలిగొండ మండలం లోతుకుంట గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసినందుకు శనివారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లోతుకుంట గ్రామస్థులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని కలిసి హర్షంవ్యక్తం చేశారు. గత పాలకులతో పోలిస్తే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలోనే నియోజక వర్గం బాగా అభివృద్ధి చెందుతుందని గ్రామస్థులు అన్నారు.

# గీత కార్మిక సంఘం అధ్యక్షుడుగా వెంకన్న



**పెన్ పహాడ్ జూలై 15 మనం న్యూస్:** కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన మామిడి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక గీత కార్మికుల ఆధ్వర్యంలో ఎంపిక చేపట్టారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షుడుగా మామిడి సైదులు, కార్యదర్శిగా దండెంపెల్లి సైదులు, కోశాధికారిగా శనగాని రాం బాబు, సలహదారులుగా మామిడి బజారు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతి గీత కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు.

# ఐకాన్ హాస్పిటల్ లో అరుదైన వైద్యంతో గుండె సమస్యల కు పరిష్కారం

## గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవి శంకర్ కన్నా




**నల్గొండ జులై 15( మనం న్యూస్ ) :** ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అధునాతనమైన వసతులతో గుండె సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని గుండె వైద్య నిపుణులు డాక్టర్ రవిశంకర్ కన్నా అన్నారు. శనివారం పట్టణంలోని ఐకాన్ మల్టీస్పెషల్టి హాస్పటల్లో చైర్మన్ కోడె శశాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యతో వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.దీనివల్ల ప్రజలలో కొంత ఆందోళన నెలకొందని ఒకప్పుడు గుండెపోటు సమస్య వస్తే హైదరా బాద్ వరకు వెళ్లాల్సి రావడంతో సరైన సమయంలో సరైన చికిత్స అందక చాలా మంది మార్గమధ్యంలో ప్రాణాలు కోలో ్పవాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని అంత దూరం ప్రయాణం చేసే భారం లేకుండా మన నల్గొండ పట్టణంలోనే ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అధునాతనమైన వసతులతో గుండె సమస్యలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు.నల్గొండ పట్టణంలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో గడిచిన 24 గంటల్లో గుండెపోటుతో వచ్చిన నలుగురు పేషెంట్స్ కి డాక్టర్ సాయి లావణ్య కడిమి ఆధ్వర్యంలో స్టంట్ వేసి విజయవంతంగా ట్రీట్మెంట్ అందించడం జరిగిందని పేర్కొన్నారు. పేద ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని సదుద్దేశం తో గుండె సమస్యలకి ఎముకలు, పొట్ట సమస్యలకు ఆరోగ్య శ్రీ సదుపాయం ఉన్నదని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.

# అక్రమ ఇసుక రవాణ ట్రాక్టర్లు సీజ్



**పెన్ పహాడ్ జూలై 15 మనం న్యూస్:** మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో మూసి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేస్తున్న హుజూర్ నగర్‌కు చెందిన రెండు ట్రాక్టర్లను అన్నారం బ్రిడ్జి, మాచారం గ్రామ సరిహద్దులో శనివారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుకుని స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై నర్సింగ్ వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సర్వే నిర్వహణలో కోదాడ ప్రథమ స్థానం

## చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీ నారాయణ



**కోదాడ, జూలై 15 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సర్వే నిర్వహణ లో భాగంగా అర్పి లు మరియు ఇతర మునిసిపల్ సిబ్బంది కృషి అభినందనీయం అని,ఇప్పటి వరకు 18000 మంది పౌరుల ఫీడ్ బ్యాక్ తో సర్వే నిర్వహణ లో కోదాడ పురపాలక సంఘం ముందంజలో ఉన్నదని,మునిసిపల్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ తెలియచేశారు.అలానే ఇంకొంత ఉత్సాహం తో ప్రతి ఒక్కరూ సర్వే నిర్వహిస్తూ కోదాడ పట్టణాన్ని రాష్ట్రం లో మొదటి స్థానం లో చివరివరకు నిలపాలి అని,ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,పార వీరయ్య,సిఓ వెంకన్న,భవాని,అర్పిలు సిబ్బంది,మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## – 10వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు






**హుజూర్‌నగర్/గరిడేపల్లి,జూలై15,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శనివారంకు 10వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు సీపీఎం నాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు రూ. 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రమాదభీమా రూ. 10లక్షలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని, కార్మికుడు చినపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే. యాకూబ్, కళాకారులు బాధ నర్సయ్య, జేఏసీ నాయకులు గోపగారి సత్యం, రమేష్, సైదులు, జానయ్య, ఇసాక్, మౌలానా, గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర, వెంకన్న, నర్సిరెడ్డి, గోపయ్య, ముత్తయ్య, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘాభివృద్ధికీ కృషి: అధ్యక్షుడు సత్యనారాయణ

### ....నూతన అధ్యక్షుడికీ సన్మానం



**చింతపల్లి జూలై 15(మనం న్యూస్):** సమాజంలోని పద్మశాలి కులస్థుల సంఘాభివృద్ధికీ తన వంతుగా కృషి చేస్తానని అధ్యక్షుడు మునగపాటి సత్యనారాయణ అన్నారు. చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లోని శ్రీశివభక్త మర్కాండేశ్వరస్వామి దేవాలయంలో శనివారం పద్మశాలీ గౌరవ అధ్యక్షుడు గద్దం ఆంజనేయులు ఆధ్వర్యంలో అధ్యక్షుడికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు అర్హులైన పద్మశాలీ కులస్థులకు చేరేందుకు తగిన కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పున్న నరసింహ, గుర్రం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోండి



**తిరుమలగిరి జూలై 15 మనం న్యూస్:** వ్యవసాయ శాఖ ఆరోవిదుత రైతు బీమా పథకానికి కొత్తగా పట్టదారు పాసు పుస్తకం పొందిన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని తొండ గ్రామ వేదికలో అన్నదాతల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... కొత్త పట్టపాసు పుస్తకం వచ్చి ఇంతకు ముందు ధరఖాస్తు చేసుకోని రైతులు బీమా పథకానికి ఈ నెల 30 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ధరణిలో డిజిటల్ సంతకమై జూన్ 18 వరకు వచ్చిన రైతులు మాత్రమే బీమాకు అర్హులని పేర్కొన్నారు. బీమ అర్హత వయసు 59 సం. లోపే ఉండాలని, ధరఖాస్తుతోపాటు ఆధార్, నామిని ఆధార్, పట్టపాస్ పుస్తకం, వెంట తీసుకుని నేరుగా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి: పటేల్



**సూర్యాపేట టౌన్ జూలై 15 మనం న్యూస్:** సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పును ఇచ్చిన రాష్ట్రంలో సిఎం కేసిఆర్ మాత్రం గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులకు రూ. 8వేలు ఇవ్వడం దారుణమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం చివ్వెంల మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నేటికి అవస్థలు తప్పడంలేదన్నారు. రాష్ట్రం వస్తే తమ బాధలు పోతాయని ప్రజలు అనుకుంటే కొత్త సమస్యలతో పోరాడాల్సి వస్తుందన్నారు. కాంట్రాక్ట్ కమిషన్ల కోసం నాలుగు ఇండ్లు, అరకొర రోడ్లు వేస్తే అభివృద్ధి కాదని, ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి లభించినప్పుడే అభివృద్ధిఅని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీలో పదోన్నతులు లేకపోవడం దారుణమని, జిఓ నెం. 51 ని రద్దు చేసి 60 జిఓను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని విస్మరించకూడదన్నారు. టిపిసిసి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థపై ప్రజల్లో అవగాహన



**ఆత్మకూర్‌ఎస్ జూలై 15 మనం న్యూస్:** ప్రతి మనిషి తన జీవన విధానంలో సక్రమంగా నడుచుకున్నట్లైతే న్యాయ వ్యవస్థ మెరుగుపడుతుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో లీగల్ సర్వీస్ అథార్టీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞానం సదస్సు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.... మనిషి పుట్టుక నుండి మృతి చెందిన తర్వాత కూడా చట్టాల ప్రభావం ఉంటుందని, వాటి పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్గి ఉండాలని సూచించారు. అన్ని వర్గాల వారు చట్టాలపై అవగాహన కల్గి ఉంటే నేరాల సంఖ్య తగ్గుతుందని, తప్పు చేసిన వారు ఎట్టి పరిస్థితిలో శిక్షనుండి తప్పించుకోలేరని, చిన్న తప్పే కదా అని ప్రోత్సహిస్తే అది పెద్ద తప్పుకు దారి తీస్తుందన్నారు. విద్యార్థి దశలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంలో తెలిసి తెలియక జరిగే తప్పులకు ఎన్నో కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. మనిషి జీవన విధానంలో పలు మార్పులు వస్తున్నప్పటికి నేరాల సంఖ్య పెరుగుతుందని, వాటిని అరికట్టడానికే న్యాయ వ్యవస్థ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ప్రజలు చట్టాలు, న్యాయస్థానాలపై అవగాహన కలిగి చైతన్యవంతులు కావాలని సూచించారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్జిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మర్ల స్వర్ణ లత, ఎమ్మార్వో పుష్ప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశోక్, పోలబోయిన నర్సయ్యయాదవ్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణ పిళ్లే, అడ్వకేట్ ఆశోక్, శశిధర్, వెంకన్న, పద్మజా, వెంకటరత్నం, ప్రవీణ్, వాణి, మధు, వెంకట్‌రెడ్డి, గురు చరణ్, జర్నలిస్టులు భూపతి రాములు, మద్ది మల్లేష్, జానయ్య, మల్లేష్, సైదులు, కృష్ణ, రాము, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపిరెడ్డి మృతికీ బాలునాయక్ నివాళి



**చింతపల్లి జూలై 15(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెంది పాపిరెడ్డి మృతి బాధకరమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం మృతదేహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, వెంకట్ నరసింహారెడ్డి, పురుషోత్తం రెడ్డి, సర్పంచి ముచ్చర్ల యాదగిరి, మాజీ జడ్పీటీసీ సభ్యులు హరినాయక్, శ్రీశైలం, జంగయ్య, జక్కుల భాస్కర్, సర్పంచి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## పాపిరెడ్డి మృతి బాధకరం: బీఆర్ఎస్ రాష్ట్ర నాయయకులు వెంకట్ రెడ్డి



**చింతపల్లి జూలై 15(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన దెంది పాపిరెడ్డి మృతి బాధరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం స్వగృహంలో పాపిరెడ్డి మృతదేహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన వెంట నల్గొండ జిల్లా శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ, దెంది వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

పల్లగొర్ల మోదీరాందేవ్

**వలిగొండ, జూలై 15 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో విద్యార్థుల రక్తం తాగుతున్నారని, అటువంటి స్కూళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకొని పర్మిషన్లు రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా డీఈవో సత్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న ప్రవేట్ విద్యాసంస్థలు ఆ ఉత్తర్వులను పక్కన పెట్టి ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, బస్సు ఫీజు, అని అధిక ఫీజులతో విద్యార్థుల రక్తం తాగుతున్నారు. టెట్టు క్వాలిఫై కానీ టీచర్లతో టీచింగ్ చెప్పిస్తున్నారు. వ్యాలిడిటీ అయిపోయినటువంటి స్కూల్ బస్సులు నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నారు. ప్రవేట్ విద్యాసంస్థల యజమానులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందనుకుంటే ప్రవేట్ విద్యా సంస్థలకు దోచిపెడుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు సప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుని ఫీజులు కడుతుంటే ప్రభుత్వ నాయకులు స్పందించడంలేరని, 2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తే ఆ జీవోను అమల్లోకి తీసుకురావడంలేదని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయకుండా ఈ ప్రభుత్వం జాప్యం చేస్తుంది ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు కల్పించి ప్రవేట్ స్కూల్ లపై ఒక కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి



విద్యాసంస్థలను రద్దు చేయాలని కోరారు. లేనియెడల ఎంపిఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ వనగంటి వెంకటేష్ యాదవ్, బిల్లా సంతోష్ నేత, రామకృష్ణ గౌడ్, మధుకర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ-ఉపాధ్యాయుల సంకల్ప రథయాత్ర




**తిరుమలగిరి,జూలై15(మనం న్యూస్):** ఉద్యోగ ఉపాధ్యాయ సంకల్ప రథయాత్ర కరపత్రాన్ని తిరుమలగిరి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా సీపీఎస్ మండల అధ్యక్షుడు ఎం.ఏ హకీమ్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లోకి చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆసరా పెన్షన్ కంటే తక్కువ 2000వరకు పెన్షన్ లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనూతన పెన్షన్ను రద్దు చేసి పాత పెన్షన్ వెంటనే అందివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల డిప్యూటి తహసిల్దార్ కళ్యాణ్, ఎంపీవో కె. మారయ్య, కె. శిల్పక, పి. జానయ్య, ఎ. బాస్కర్, కె. సత్తిరెడ్డి, కె.సత్యనారాయణ, పి. వెంకటేశ్వర్లు, సీహెచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కుంచమర్తి యూత్ గ్రామశాఖ అధ్యక్షునిగా తిరుగుడు శంకర్



**జాజిరెడ్డిగూడెం, జూలై15(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తి గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తిరుగుడు శంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీగ నసీర్‌గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## మీథేన్ అనబడే కాలుష్య నియంత్రణ పద్ధతుల పై అవగాహన సదస్సు



**పెద్ద అడిశర్లపల్లి, జూలై 15(మనం న్యూస్):** స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ, కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం రంగారెడ్డిగూడెంలో సంస్థ డైరెక్టర్ గౌస్ మీయా హాజరై వరి పంట నుండి వెలువడే మీథేన్ అనబడే కాలుష్యకారకం విడుదల తగ్గుదలకు తడి పొడి పద్ధతులో వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ పద్ధతి ద్వారా వాతావరణానికి ప్రమాదకర కాలుష్య కారకమైన మీథేన్ విష వాయువు విడుదలను తగ్గించవచ్చును.ఈ తడి పొడి విధాన పద్ధతిని అవలంబించడం ద్వారా 15-30 శాతం నీటి వినియోగం తగ్గడంతో పాటు వినియోగ సామర్థ్యం పెరుగుతుంది అలాగే ఈ విధానంలో వరి సాగు చేయడం ద్వారా వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది వరి చేను గాలి వానలకు క్రింద పడిపోదు మరియు చీడపీడల ముఖ్యంగా దోమకాటు ఉధృతి తక్కువగా ఉంటుంది ఈ పద్ధతిలో కరెంటు వినియోగం కూడా తక్కువగా ఉంటుంది. వరి పంటకు వేసి ఫెర్టిలైజర్స్ (ఎరువులు) తడి పొడి విధానంలో వేయడం ద్వారా పూర్తిస్థాయిలో మొక్కకు పోషకాలు లభించి పిలకలు(గంట) ఎక్కువగా వస్తాయి.అలాగే పంట దిగుబడి కూడా ఎక్కువగా రావడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ సూపర్వైజర్ సత్యనారాయణ ,పి.ఎ.పల్లి మండల ఫీల్ కోఆర్డినేటర్ రవి,గ్రామ సర్పంచ్ కలుసాని అరుణప్రభాకర్ రెడ్డి,రైతులు అంతిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జాన్ రెడ్డి,నాగిరెడ్డి,వెంకట్ రెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం, జూలై15(మనం న్యూస్):** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం సీతరాంపురం గ్రామంలో శనివారం సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సూర్యాపేట గారి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో కళాబందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## శిగ పిచ్చమ్మ దశదినకర్మకు హాజరైన సీపీఎం నాయకులు



**జాజిరెడ్డిగూడెం, జూలై15(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సీపీఎం నాయకురాలు శిగ పిచ్చమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి దశదిన కర్మకు సీపీఎం నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పిచ్చమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల కమిటీ సభ్యులు వజ్జె సైదులు, వినయ్, శిగ రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి...

మృతదేహంతో మహర్షి రైస్ మిల్ ఎదుట రాస్తారోకో
కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు



**వేములపల్లి, జూలై 15 ( మనం న్యూస్):** వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన నక్క వెంకటయ్య జానకమ్మ దంపతులకు రెండవ సంతానమైన నక్క సురేష్(24) శెట్టిపాలెం గ్రామ శివారులోని మహర్షి రైస్ మిల్లులో మిల్లు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కాగా ఈ నెల 9వ తేదీన మిల్లు నుంచి తన సొంత పనుల నిమిత్తము ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడ కు వెళ్లి వస్తుండగా ఏడు కోటల తండాకు సమీపంలో ఉన్న ఒక హోటల్ వద్దకు రాగా వెనుక నుంచి ఒక లారీ వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన సురేష్ కు చికిత్స నిమిత్తము నల్గొండ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా శుక్రవారం రాత్రి 9:30 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతి చెందిన సురేష్ కు 8 మాసముల కిందటే వివాహం కాగా భార్య నాలుగు మాసాల గర్భిణీ కావడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నంటాయి.

**మిల్లు ఎదుట మృతదేహంతో రాస్తారోకో**

రెక్కాడితే కానీ డొక్కాడని పేద కుటుంబానికి చెందిన సురేష్ మృతితో ఆ కుటుంబం వీధిన పడాల్సిన పరిస్థితి కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. మిల్లు యాజమాన్యం వారు కార్మిక భీమా చేసినట్లయితే తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేదని, సురేష్ కి కార్మిక బీమా చేయని మిల్లు యాజమాన్యం వారు తమకు ఆర్థిక సాయం అందించే ఆదుకోవాలని మిల్లు ఎదుట రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకో సందర్భంగా గంటకు పైగా రోడ్డుపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వాహనంలోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలిసిన స్థానిక ఎస్సు ఎన్ శ్రీను రాస్తారోకో వద్దకు వెళ్లి మిల్లు యాజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి రాస్తారోకోని విరమింప చేశాడు.

## బీసిల రాజకీయ ప్లీనరికి తరలివెళ్లిన నాయకులు



**తిరుమలగిరి జూలై 15 మనం న్యూస్:** హైదారాబాద్‌లో జరుగనున్న బిసిల రాజకీయ ప్లీనరీకి మండల కేంద్రం నుండి బిసి సంక్షేమ సంఘం నాయకులు శనివారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ.... బిసీలు రాజకీయంగా ఎదగాడానికి తీసుకోవాల్సిన విషయాల గురించి ప్లీనరీలో చర్చించడం జరుగుతుందన్నారు. ప్లీనరీకి తరలివెళ్లిన వారిలో కొత్తగట్టు మల్లయ్య, ల క్ష్మయ్య, శ్యామ్ యాదవ్, గణేష్, బ్రహ్మం, సోమకృష్ణ, రవి, శేఖర్, ముర్తి, శంభయ్య, అంబదాస్, టిల్లు, మారయ్య, చాంద్, తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలి

**సూర్యాపేట టౌన్ జూలై 15 మనం న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్న జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని, డీఈఓ, ఏడిలను సస్పెండ్ చేయాలని పిడిఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో శనివారం బిఆర్ అంబేద్కర్ విగ్రహం నందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... జిల్లా విద్యాధికారి నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తు కార్పోరేట్ ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తు యదేశ్ఛగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలో కనీస మౌళిక వసతులను కల్పించడంలేదని, దుకాణాలను తెరచి షూ, బెల్టు, పాఠ్యాపుస్తకాలను వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, అర్హత లేని ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారని, దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని అన్నారు. విద్యా సంస్థల నుండి జిల్లా విద్యాధికారి ముడుపులు తీసుకుని వాటిపై నియంత్రణ చేపట్టడంలేదని ఆరోపించారు. పుస్తకాల




విక్రయాన్ని సాక్ష్యాధారాలతో పట్టించిన పాఠశాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేన్నారు. ఇప్పటికైనా శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, అదే విధంగా అక్రమ వసుళ్లకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేదంటే డీఈఓ కార్యలయాన్ని వందలాది విద్యార్థులతో ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పోలేబోయిన కిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాణోతు వినోద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, భరత్, ప్రవీణ్, సుమన్, శ్రావణ్, సాయి, వినయ్, సాయి, కిరణ్, రవితేజ తదితరులు పాల్గోన్నారు.

# భూ వివాదాలపై ఘర్షణలు...

## ...చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి రంగ ప్రవేశంతో సర్దుమనిగిన గొడువలు

**చింతపల్లి జూలై 14(మనం న్యూస్):** ఇరువర్గాల ఘర్షణ జరిగిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది....చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నల్గొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లిగ్రామశివారులోని 68 సర్వేనంబర్ భూ వివాదాం కోర్టులో నడుస్తుంది. కిష్టారాయినిపల్లి గ్రామానికి చెందిన ముద్దం వెంకటేష్, సుమతమ్మ, కుటుంబ సభ్యులైన కేశగోని బ్రహ్మయ్య, సతీష్, వెంకటేష్, వర్గంగా మారి...హైదరాబాద్‌పట్టణానికి చెందిన కాటేపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాఘవరెడ్డి, కుందాల శ్రీకాంత్ రెడ్డి కల్లెం సుధాకర్ రెడ్డి రెండు వర్గాలుఏర్పడి భూవివాదంలో మాట్లాడుకుంటూ చిలికి..చిలికి గాలివానగా మారి ఘర్షణకు తీవుతీసింది. ఈ విషయంతెలుసుకున్న చింతపల్లి ఎస్సై రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారికీ నచ్చచెప్పి భూవివాదం కోర్టులో ఉన్నదని సివిల్‌వివాదాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నచ్చ చెప్పారు. దీంతో గొడవ సర్దుమనిగింది. ఈ మేరకువారిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**నాంపల్లి, జూలై 15 ( మనం న్యూస్ ) :** నాంపల్లి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎంఆర్ఎఫ్) కింద 11 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు ఈరోజు పెద్దాపురం గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. షర్బాపురం చెందిన రాసిక భద్రయ్యకు 10,000, గట్ల మల్లెపల్లికి చెందిన నారోజు ఉదయ కళ్యాణ్ కు 18,000, కేతేపల్లికి చెందిన పల్లేటి శ్రీనుకు 12,000, మేళ్ళవాయికి చెందిన గుండెబోయిన వెంకటయ్యకి 20,000, పగిళ్ళ కవితకు 22,000, బొడ్డుపల్లి పద్మకు 11,500, పర్సనల్ కు చెందిన చింతకాయల సత్యనారాయణకు



9500, పగిళ్ల యాదయ్యకు 30,500, కండె పద్మకు 60,000, రేవల్లికి చెందిన మేకల కలమ్మకు 24,000, తుమ్మలపల్లి కి చెందిన శేషలేటి రేణుక కు 18,000 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, తోపాటు మార్కెట్, సింగిల్ విండో డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**– గరిడేపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**





**గరిడేపల్లి,జూలై15,మనంన్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 12వ వార్డులో రూ. 3లక్షల సీసీడ్రైనేజీ నిర్మాణ పనులకు, మన ఊరు– మనబడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తమ్మాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో రూ. 10లక్షల అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 3సంవత్సరాల కాలంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి విశాలమైన డబుల్‌రోడ్లు సీసీరోడ్లు పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**భువనగిరి, జూలై 15(మనం న్యూస్):** పట్టణంలోని17వ వార్డ్ శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న డొప్ప సత్తమ్మ బైక్ పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 17వ వార్డు సేవకురాలు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ సత్తెమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి ఆ కుటుంబానికి మనో ధైర్యంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. మరియు అంత్యక్రియల నిమిత్తం తన ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడారి వినోద్,17వ వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్, ఏ కిరణ్, కడారి అనిల్, కొండ జగన్, చింతల రాము, గంటపాక హరిబాబు, ఉడుత ఆంజనేయులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.